క్లుప్తంగా

పంట నష్టపరిహారం చెల్లించాలి



నిజాంసాగర్(జుక్కల్): వర్షాలతో పంటన ష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం మహమ్మద్‌నగర్ తహసీల్దార్ లతకు వారు వినతిపత్రం అందజేశారు. నాయకులు శ్రీకాంత్, లింగాల శంకర్ పటేల్, కొండ అనిల్‌గుప్తా, రాంప్రసాద్‌గుప్తా, గొర్గంటి రాములు, రౌతు రాజు, పోలీస్ రాజు, సాతెల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తులను ధ్రువీకరించాలి



ఎల్లారెడ్డి: ఒంటరి మహిళలకు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్ ధ్రువీకరించాలని మైనారిటీ నాయకులు కోరారు. ఈమేరకు వారు సోమవారం తహసీల్దార్ ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు గయాజుద్దిన్, అలీ,హబీబ్ తదితరులున్నారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి బీటీ పూర్తిగా ధ్వంసమై, గుంతలు ఏర్పడ్డాయి. సమస్యను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే స్పందించి సోమవారం గుంతలను కాంక్రీట్ చిప్స్‌తో పూడ్చివేయించారు. స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు గాదారి శ్రీనివాస్ రెడ్డి, బీరయ్య, రాజన్న, శ్యామ్‌బాబు, ఆస సురేశ్, రాజు, సాయిలు, సుధాకర్ రెడ్డి, కుమ్మరి రాజయ్య, పెంటయ్య, రాజేందర్ ఉన్నారు.

డీజేలకు అనుమతి లేదు



సదాశివనగర్(ఎల్లారెడ్డి): దుర్గామాత శోభాయాత్రలో డీజేలకు ఎలాంటి అనుమతులు లేవని ఎస్సై పుష్పరాజ్ సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఆయన దుర్గామాత మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అందరు కలిసిమెలసి శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. నాయకులు లింగారెడ్డి, వంకాయల రవి, బిట్ల శంకర్, విజయ్ రెడ్డి, ఎలయ్య, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లను పున:పరిశీలించాలి



బాన్సువాడ రూరల్: అధికారులు ప్రకటించిన రిజర్వేషన్లను పున:పరిశీలించి, మార్చాలని బాన్సువాడ మండల బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈమేరకు వారు సోమవారం అదనపు కలెక్టర్ విక్టర్‌కు ఫిర్యాదు చేశారు. బాన్సువాడ మండలం బోర్లం, బోర్లంక్యాంపుతండా సర్పంచ్ రిజర్వేషన్లపై అనుమానం వ్యక్తం చేస్తూ మరోసారి పరిశీలించాలని కోరారు. అలాగే ఎస్టీ జనాభా లేని అంకోల్ గ్రామ సర్పంచ్ రిజర్వేషన్‌ను మార్చాలని కోరారు. కాగా ఫిర్యాదును రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు పంపించి న్యాయం జరిగేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చారన్నారు. నాయకులు బోడ రాంచందర్, మన్నె అనిల్, మమ్మాయి లక్ష్మణ్ పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజ్‌మోహన్‌రెడ్డి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): మండలంలోని ఆత్మకూర్ గ్రామానికి చెందిన ఉమ్మన్నగారి రాజ్‌మోహన్‌రెడ్డి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైనట్లు సోమవారం ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లా కార్యదర్శిగా శ్రీనివాస్



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రానికి చెందిన అంకాలపు శ్రీనివాస్ బీజేపీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



పోచారంలో బతుకమ్మ ఆడుతున్న వ్యవసాయ శాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి



రామేశ్వర్‌పల్లిలో బతుకమ్మను ఎత్తుకున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి



పాత బాన్సువాడ చావిడి వద్ద బతుకమ్మలను చూడముచ్చటగా అలంకరించిన మహిళలకు బహుమతులు ప్రదానం చేస్తున్న వ్యవసాయ సలహాదారు పోచారం, పక్కన కాసుల బాల్‌రాజ్

పల్లెల్లో బతుకమ్మ నాగమల్లెలో..

సాక్షి నెట్‌వర్క్ : జిల్లావ్యాప్తంగా సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నూతన వస్త్రాలు ధరించి తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు, యువతులు 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో..' 'పల్లెల్లో బతుకమ్మ నాగమల్లెలో..' అంటూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం బాజాభజంత్రీల నడుమ బతుకమ్మ, గౌరమ్మలను మహిళలు ఊరేగింపుగా తీసుకెళ్లి, భక్తి శ్రద్ధలతో గంగమ్మ ఒడికి చేర్చారు. వెంట తెచ్చుకున్న సద్దులను చెరువు గట్లపై ఆరగించి బతుకమ్మ పాటలు పాడుకుంటూ తిరుగుపయనమయ్యారు. తాడ్వాయి మండలంలోని ఎర్రాపహాడ్ , దేమికలాన్ గ్రామాలలో 10నుంచి 20ఫీట్లవరకు ఎత్తు వరకు బతుకమ్మలను పేర్చారు. ఒక్కొక్క బతుకమ్మ పేర్చడానికి రూ.25వేల నుంచి రూ.30వేల వరకు ఖర్చయిందని నిర్వాహకులు తెలిపారు. బాన్సువాడ మండలంలోని పోచారంతోపాటు దేశాయిపేట్‌లో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో వ్యవసాయశాఖ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సతీమణి పుష్ప, కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. పాత బాన్సువాడ గూడెంగల్లీ, సంగమేశ్వర కాలనీ, చమాన్, చావిడి వద్ద బతుకమ్మలను పోటాపోటీగా అలంకరించారు. బతుకమ్మలను అందంగా అలంకరించిన మహిళలకు వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆగ్రో చైర్మన్ కాసుల బాల్‌రాజ్ బహుమతులు ప్రదానం చేశారు



పాతబాన్సువాడలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



బాన్సువాడలో దుర్గామాత ఆకారంలో ఏర్పాటు చేసిన బతుకమ్మతో కుటుంబసభ్యులు



భిక్కనూరులో తులసి గద్దె ఆకారంలో ఏర్పాటు చేసిన బతుకమ్మతో మహిళలు



కామారెడ్డిలో శివలింగం ఆకారంలోని బతుకమ్మ



కోనాపూర్‌లో..



తిప్పాపూర్‌లో..



మహ్మద్ నగర్‌లో..



నర్వలో..



కోడిచెరలో..



చిన్నమల్లారెడ్డిలో..



క్యాసంపల్లిలో..



దోమకొండలో..



దేవునిపల్లి మధురానగర్‌లో



మెంగారంలో..



లింగంపేటలో..



ఎర్రా పహాడ్‌లో..



కామారెడ్డి సరస్వతి శిశు మందిర్ మైదానంలో..



బీబీపేటలో..



ఎల్లారెడ్డిలో..



ఉత్నూర్‌లో..



గౌరారంలో..



గాంధారిలో..



గోపాల్‌పేటలో..



జలాల్‌పూర్‌లో ..



కామారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో..



లింగంపేటలో నిమజ్జనానికి తరలుతున్న బతుకమ్మలు.. అమెరికాలోని డల్లాస్‌లో కామారెడ్డి జిల్లావాసులు.. కామారెడ్డి పట్టణంలో.. కామారెడిలో బతుకమ్మలతో యువతులు.. కోడిచిరలో.. భిక్కనూరులో.. చుక్కాపూర్‌లో..

సంక్షిప్తం

రాజంపేటలో వైద్యశిబిరం



రాజంపేట: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సోమవారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా చిన్నారులకు వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు చిన్నారులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారిణి విజయ మహాలక్ష్మి, పద్మశ్రీ,పద్మ, సంతోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ సన్మానం



ఎల్లారెడ్డి: పంచాయత్ రాజ్ శాఖలో డీఈగా విధులు నిర్వర్తించిన గిరిధర్‌కు సోమవారం పట్టణంలో పదవీ విరమణ సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్డీవో పార్థసింహారెడ్డి హాజరై, గిరిధర్ దంపతులను సన్మానించారు. పంచాయత్ రాజ్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి అవార్డులు

గాంధారి(ఎల్లారెడ్డి)/భిక్కనూరు: మండల కేంద్రంలోని మండ ప్రజాపరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు భవానీ జెట్‌ఇన్నోవేటివ్ అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో అతిథి వింగ్ కమాండర్ ఆంటోని, జెట్ ప్రాజెక్టు డైరెక్టర్ అరుణ్ కుమార్ ఆమెకు అవార్డు ప్రదానం చేశారు. భిక్కనూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు తమ్మల రాజు కూడా ఈ అవార్డును అందుకున్నారు.

రిజర్వేషన్ల కేటాయింపులో అవకతవకలు

మాచారెడ్డి: పాల్వంచ మండలంలోని భవానీపేటలో సర్పంచ్, ఎంపీటీసీ రిజర్వేషన్ల కేటాయింపు విషయంలో అవకతవకలు జరిగాయని గ్రామానికి చెందిన పలువురు సోమవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. అన్ని చోట్ల పాత రిజర్వేషన్లను మారిస్తే, భవానీపేటలో పాతవాటినే కొనసాగించారని, తగిన విచారణ జరిపి చర్యలు చేపట్టాలని కోరారు.

కొనసాగుతున్న జెండా పనులు

రాజంపేట: మండల కేంద్రంలో జెండా పనులు కొనసాగుతున్నాయి. దసరా ఉత్సవాల్లో భాగంగా గ్రామ చావడి వద్ద త్రివర్ణ పతాకాన్ని ఎగరవేస్తారు. ఈయేడు 60 ఫీట్ల ఎత్తులో జెండాను ఎగరవేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. దీంట్లో భాగంగా వివిధ కుల సంఘాల సభ్యులు జెండా తయారీలో నిమగ్నమయ్యారు.

ఆర్థికసాయం అందజేత



లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రానికి చెందిన గంట్లం బొట్ల సాయిరాం ఇటీవల కరెంట్‌షాక్‌తో తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులు, లింగంపేట బాలుర ఉన్నత పాఠశాల 1998–99 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు సోమవారం స్నేహితుడి కుటుంబానికి రూ. 25వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

5న గాంధారికి హరీష్‌రావు రాక



గాంధారి(ఎల్లారెడ్డి): మాజీ మంత్రి హరీష్‌రావు అక్టోబర్ 5న మండలంలో పర్యటిస్తారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు వజీర్ శివాజీరావు తెలిపారు. ఈ సందర్భంగా సోమ వారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో ఆయన సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, పలు అంశాలపై చర్చించారు. పార్టీని వీడిన పలువురు మండల నాయకులు తిరిగి ఆయన సమక్షంలో పార్టీలో చేరుతారన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

భిక్కనూరు: మండలంలోని జంగంపల్లి గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆరేపల్లి ప్రకాశ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా మీసాల వెంకటస్వామిగౌడ్, ప్రధానకార్యదర్శిగా రామాయంపేట బాలక్రిష్ణగౌడ్, కోశాధికారిగా మీసాల ప్రవీణ్‌గౌడ్ ఎన్నికయ్యారు.